www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 01 | జనవరి | 2026 | పేజీలు: 08



# రహదార్ల మెరుగుకు కృషి

### నారాయణపురం నుండి పేరువంచ బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

### నారాయణపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే మట్టా, రాగమయి దయానంద్

### రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కల్లూరు మండలం,నారాయణపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నారాయణపురం నుండి పేరువంచకు 7 కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ సందర్భంగా ..మిగతా 2లో





## చదువుతోనే ఉజ్వల

# భవిష్యత్తు

### లక్ష్య సాధన దిశగా పయనించాలి

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వీర్ బాల్ దివస్ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా ఏకాగ్రతతో ..మిగతా 2లో

## బాలరాజ్ యాదవ్

# ఆకస్మిక మృతి

### కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు

### తన కుటుంబ సభ్యులు

### ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి





**జడ్చర్ల, అక్షిత ప్రతినిధి :** నిత్యం ఏదో ఒక ప్రత్యేకతతో తన విశిష్టతను చాటుకునే జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తన పుట్టిన రోజున ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకుని పాడె మోసి ఆయనకు తుది వీడ్కోలు పలికారు. కాంగ్రెస్ నేత మృతికి సంతాప సూచకంగా జడ్చర్లలో తన బర్త్ డే వేడుకలను కూడా రద్దు చేసుకోవడం ద్వారా తనకు పుట్టిన రోజు వేడుకల కంటే పార్టీ నేతలు, కార్యకర్తలే ముఖ్యమని ..మిగతా 2లో

# మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ప్రాథమిక ..మిగతా 2లో

## బంగారు భవితను

# నాశనం చేసుకోవద్దు

### వనపర్తి జిల్లా ప్రజలకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలోని ప్రజలందరికీ 2026 సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ..మిగతా 2లో

## బాలరాజ్ యాదవ్ ఆకస్మిక మృతి



**మొదటి పేజీ తరువాయి...**

చాటారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జన్మదినం బుధవారం డిసెంబర్ 31న కాగా ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడానికి జడ్చర్లలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేసారు. అయితే జడ్చర్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేత బాలరాజ్ యాదవ్ రెండు రోజుల క్రితం గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. గతంలో జడ్చర్ల ఎంపీటీసీగా వరుసగా మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ సాధించిన బాలరాజ్ యాదవ్ మరణంతో 31వ తేదీన ముందుగా నిర్ణయించిన అధికారిక కార్యక్రమాలన్నింటినీ అనిరుధ్ రెడ్డి రద్దు చేసుకున్నారు. 31 వ తేదీ బుధవారం రోజునే బాలరాజ్ యాదవ్ అంత్యక్రియలు జరుగుతుండటంతో నేరుగా హైదరాబాద్ నుంచి జడ్చర్ల చేరుకున్న అనిరుధ్ రెడ్డి బాలరాజ్ యాదవ్ శవయాత్రలో పాల్గొనడంతో పాటుగా ఆయన పాడెను మోసి ఆయన పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. తన పుట్టిన రోజు అని కూడా ఆలోచించకుండా అనిరుధ్ రెడ్డి పాడె మోయడం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలరాజ్ యాదవ్ పార్టీకి, ప్రజాసేవకు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, నియోజకవర్గానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యకర్తలంటే తనకు కుటుంబ సభ్యుల్లాంటివారని, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తాను తోడుగా ఉంటానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

## రహదార్ల మెరుగుకు కృషి





**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తొందరలోనే బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, కల్లూరు ఆర్డీవో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ , అధికారులు మరియు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు నారాయణపురం గ్రామ నాయకులు పేరువంచ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ పరిమి కృష్ణ వేణి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**



ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ సేవలు, ఇతర వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో కల్పించిన మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందేలా అన్ని స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం జిల్లా వైద్య కళాశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మెరుగైన బోధన అందిస్తూ ఇలాంటి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

అనంతరం గ్రామీణ ప్రజల కోసం వారి నివాస ప్రాంతాల్లోనే క్షయ వ్యాధిని గుర్తించే పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు క్షయ వ్యాధి నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, వేగంగా చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్స సింగ్ సరోజ, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి...**



కృషి చేయాలని కోరారు. 3 శతాబ్దాల క్రింద సిక్కు బాలురు చేసిన త్యాగానికి గుర్తుగా కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా డిసెంబర్ 26వ తేదీన వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలో రాణించాలని, ఎవరైనా ఆపదలో ఉంటే వారిని రక్షించేందుకు ప్రయత్నం చేయాలని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సిక్కు బాలురు చూపించిన తెగింపు, త్యాగం, స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆచరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, బాలల సంరక్షణ అధికారి మహేష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద, సభ్యులు రాణి, మమత, సఖి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బంగారు భవితను నాశనం చేసుకోవద్దు

**మొదటి పేజీ తరువాయి...**



జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో తమ అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. యువత మత్తు పదార్థాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉన్నత చదువులు, ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా లక్ష్య సాధనకు కృషి చేయాలని నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి మాసంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, కొత్త సంవత్సరం నుండి ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని, పరిమితికి మించి కూర్చోపెట్టుకోవడం, అతి వేగం, నిబంధనలకు విరుద్ధంగా మలుపులు తిరగటం వంటివి చేయకుండా రోడ్డు భద్రత నియమాలు తూచ తప్పకుండా పాటించేందుకు కంకణం కట్టుకోవాలని సూచించారు. రోడ్డుపై తాము సురక్షితంగా ప్రయాణం చేస్తూ ఇతరులను సురక్షితంగా ఉండే విధంగా చూసుకోవాలని, నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై కొత్త సంవత్సరం నుండి భారీగా జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# ఇల్లు..పేదల ఆత్మ గౌరవం

### ఇల్లు త్వరగా పూర్తి చేయాలి

### బెజ్జూర్‌లో 66 మంది గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు

### సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన గిరిజనులు త్వరగా నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకోవాలని సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 66 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు అందరూ వెంటనే ఇళ్ల పనులు మొదలుపెట్టాలని లేని పక్షంలో వారి మంజూరు పత్రాలు రద్దుచేసి వేరే వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. కేవలం గిరిజనుల కోసమే తాను ముఖ్యమంత్రితో మాట్లాడి 500 అదనపు ఇండ్లు మంజూరు చేయించానని, గిరిజనులు శాశ్వత నీడ పొందేందుకు సహకరిస్తున్నామని తెలియజేశారు. అలాగే మండలంలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్ మోహన్ రావు, ఎంపీడిఓ శ్రీనివాస్, సర్పంచ్ లు తేలే సుశీల, నందిపేట రాజయ్య, దుర్గం సరోజ, మన్నెంపల్లి మల్లేష్, కుమ్మరి రామకృష్ణ, సోయం చిన్నయ్య, పెగడపల్లి సరిత, కడప శంకర్, సెండే పద్మ, బండి సోనా, తొర్రెం చిరంజీవి, వడ్డేపల్లి లావణ్య, ఎనుక శ్రీహరి, బుజాడి అనసూయ, పార్టీ మండల అధ్యక్షులు జాడి తిరుపతి, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి




### రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రైల్వే ( రిటైర్డ్ రైల్వే ఎంప్లాయిస్) అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ(ఆర్ ఎంయూ) లో అయోధ్యపురం గ్రామ భూనిర్వాసితులతో పాటు అయోధ్యపురం గ్రామస్తులకు, స్థానిక కాజీపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు 65% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రైల్వే లో ఆక్ట్ అప్రేంటీషిప్ పూర్తిచేసిన వారికి కూడా కొంత పర్సటెజీ కల్పించాలని తెలంగాణ రైల్వే జేఏసీ మరియు రాజకీయ జేఏసీ సంయుక్తంగా పోరాడుతున్న పోరాటానికి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రైల్వే తరుపున పూర్తిగా మద్దతిస్తూ, నీళ్లు నిధులు నియామకాలతో ఏర్పడిన తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని పొందుపరిచి, ఆ కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటలో నిర్మాణం చేయడం పట్ల, ముందుగా భూమిని ఈ కోచ్ ఫ్యాక్టరీ కోసం ఇచ్చిన అయోధ్యపురం రైతులకు, ధన్యవాదాలు తెలియజేస్తూ, స్థలాన్ని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి నిర్మాణం చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసినారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంత నిరుద్యోగత్వాన్ని అర్థం చేసుకొని , ఆర్ ఆర్ బి రిక్రూట్మెంట్ ద్వారా రిక్రూట్మెంట్ చేయకుండా,ఈ ప్రాంత నిరుద్యోగుల ఆధార్ కార్డు ఆధారితంగా తీసుకుని అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్ ద్వారా కానీ ఒక ప్రత్యేక జీఓ ద్వారా గాని నియామకాలు చేపట్టి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఇక్కడున్న నిరుద్యోగ యువతీ యువకులకు అవకాషాలు కల్పిచాలని కోరారు. ఈ పోరాటాన్ని నడిపిస్తున్న తెలంగాణ రైల్వే జేఏసీకి మరియు రాజకీయ జేఏసీకి పూర్తిస్థాయి మద్దతు మేము తెలుపుతున్నామని రాబోయే రోజుల్లో జేఏసీ కార్యాచరణలో మేముసైతం వారితో కలిసి ఇక్కడి నిరుద్యోగ యువతీ యువకులకోసం వారికి కాజిపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరి లో ఉద్యోగాలు దక్కెవరకు పోరాటం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రైల్వే అధ్యక్షులు పొక్కుల కృష్ణమూర్తి, కార్యదర్శి గుర్రపు సుధాకర్ రావు, కోశాధికారి పి. చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్నాల నగేష్, ఆర్గనైజర్ సెక్రెటరీ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్లు దేవదాస్, బాబురాజ్, వర్కింగ్ కమిటీ మెంబర్లు ప్రభాకర్, నరసింహమూర్తి, బాబురావు, లుక్మాచారి,ఎండి మొహీనుద్దిన్, పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ





**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నీర్నెముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, ఉప్ప సర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ లు అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, ఉప్ప సర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ లు మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హురాలైన మహిళ వినియోగించుకోవాలని వారు సూచించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి పథకాలు ఎంతగానో ఉ పయోగపడతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు పేరుమాండ్ల నవీన్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్,కాంగ్రెస్ నాయకులు చల్ల సత్యప్రకాశ్, గ్రామ మాజీ వార్డు మెంబెర్ నోముల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నోముల విష్ణు, నోముల కృష్ణ, చిప్పలపల్లి రామచంద్రం,గ్రామ మహిళా సంఘాల సభ్యులు, వీఆర్వోలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప

### వివాహ వార్షికోత్సవం సందర్భంగా మాజీ జెడ్పీటీసీ దంపతుల ప్రత్యేక పూజా కార్యక్రమం

### శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో స్వాములకు అన్నవితరణ కార్యక్రమం

### హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతుల 21వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని శివ మారుతీ గీత అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమనీ ఏర్పాటు చేశారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ శివ మారుతీ గీతా దేవాలయం అధ్యక్షులు లష్కర్ ఆంజనేయలు, ప్రతాప్ రెడ్డి, రాయికల్ శ్రీను, శ్రీదర్ రెడ్డి, జంగ నర్సింహులు, రేటికల్ నందీశ్వర్, అనసూయమ్మ్మ, దాస కృష్ణయ్య, వెంకటేష్ గౌడ్ స్వామి, కోటిలింగం గౌడ్ స్వామి,మార్గం రాజేష్, గోలేపు రాఘువేందర్, తొండుపల్లి శ్రీ చరణ్ రెడ్డి, దిలీప్, గంగమోని సత్తయ్య, శ్రీధర్ రెడ్డి, నవీన్, రమేష్, మహేష్ గౌడ్, ప్రకాష్ చారి, తదితరులు పాల్గొన్నారు..

# పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరాలి

## కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తాను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి. చంద్రశేఖర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిసిసి బ్యాంక్ సీఈవో శంకర్ నాయక్,కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, నల్గొండ తహసీల్దార్ పరుశురాం, ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు,కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు,జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి, పలువురు మీడియా ప్రతినిధులు, తదితరులు పూల మొక్కలు,పుష్ప గుచ్ఛాలు

## నూతన సంవత్సరము క్యాలెండరు ఆవిష్కరించిన కార్పొరేటర్



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** ఎబిడి టీమ్ సభ్యులు, వడ్డేపల్లికి చెందిన నరేష్ రూపొందించిన నూతన క్యాలెండర్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 60వ డివిజన్ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌లో అభినవ్ భాస్కర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవా కార్యకలాపాలను ప్రాధాన్యతతో పొందుపరచడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ ను అభినవ్ భాస్కర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో 60వ డివిజన్ బిజెపి నాయకులు, ఎబిడి టీమ్ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

### ప్రజా సంక్షేమమే పరమావధి? మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం ఆనందం, విజయాలు శాంతి నింపాలని ఆయన ఆకాంక్షించారు. గత సంవత్సరం ఎదురైన కష్టాలు సవాళ్లు కొత్త సంవత్సరంలో తొలగిపోయి ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని పేర్కొన్నారు. రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, కష్టానికి తగిన గిట్టుబాటు ధరలు లభించాలని ఈ ఏడాది అయినా యూరియా కొరత సమస్యలు పూర్తిగా తొలగాలని నామ ఆకాంక్షించారు. యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడాలని వారి కలలు సాకారం కావాలని మహిళలు అన్ని రంగాల్లో ముందంజ లో ఉండాలని వారి భద్రత గౌరవం కాపాడబడాలని పేర్కొన్నారు.విద్యార్థులు చదువులో రాణించి ఉత్తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతానని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలుకాకపోవడం బాధాకరమని తెలిపారు. కనీసం ఈ ఏడాది అయినా ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ శుభప్రదంగా ఉండాలని భగవంతున్ని నామ ప్రార్థించారు.

## పేదింటి పెళ్లిళ్లకు కాంగ్రెస్ అండ

### షాద్ నగర్లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** పేదింటిలో జరిగే పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన కానుక పేరే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొందుర్గు, కేశంపేట మండలాల లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. పేదింటి పిల్లల వివాహాల కోసం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ఈ చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ శుభకార్యాల సమయం లో కానుకగా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. మొత్తం రెండు మండలాలలో కలిపి కొందుర్గు మండలంలో 28, కేశంపేట మండలంలో 55 మంది లబ్ధిదారులకు, రూ.86,09,986 లక్షల విలువైన చెక్కులను అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం నిరుపేదల సంక్షేమం గురించే ఆలోచిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, శ్రీధర్ రెడ్డి, వీరేశం, కృష్ణారెడ్డి, ఇబ్రహీం, అగునూరు బస్వం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

# ఫ్యూచర్ సిటీలోకి చేరిన షాద్నగర్

### ఎసిపి స్థాయి నుండి డిసిపికి

### షాద్ నగర్ పోలీసు శాఖ పునర్వ్యవస్థీకరణ

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ వ్యాప్తంగా జరిగిన పోలీస్ శాఖ పునర్వ్యవస్థీకరణలో భాగంగా షాద్నగర్ డివిజన్ ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోకి చేరింది. అంతేకాకుండా ఏసీపీ స్థాయిలో ఉన్న షాద్నగర్ డివిజన్ ఇకనుండి డీసీపీ అధికారి పర్యవేక్షణలో ఉంటుంది. తాజాగా ప్రారంభమైన ఫ్యూచర్ కమిషనర్ రేట్ పరిధిలో షాద్నగర్ డివిజన్ నుండి ఆమనగల్, కేశంపేట, మాడుగుల, తలకొండపల్లి, చౌదర్ గూడెం, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, షాద్నగర్ పోలీస్ స్టేశన్లు రానుండగా మొయినాబాద్ పరిధిలో చేవెళ్ల, మోకిలా, శంకరపల్లి, మహేశ్వరం డివిజన్ పరిధిలో ఇబ్రహీంపట్నం, మంచాల యాచారం, మొయినాబాద్ డివిజన్ పరిధిలో చేవెళ్ల, మొయినాబాద్ ,మోకిలా, శంకర్పల్లి, మొయిన బాద్, శంషాబాద్ ,పెద్ద షాపూర్ పోలీస్టేషన్లో రానున్నాయి.

ఇప్పుడు షాద్నగర్ డివిజన్ ప్రత్యేకంగా డిసిపి పెరుగగా ఇందులో షాద్ నగర్, ఆమన్ గల్ ప్రాంతాలకు వేరువేరుగా ఇద్దరు ఏసీపీలు ఉంటారు. షాద్ నగర్ ఏసిపి పరిధిలో చౌదరి గూడెం, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో వస్తాయి.

ఆమన్ గల్ ఏసిపి పరిధిలో అమన్ గల్, మాడుగుల, తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గెజిట్ లో షాద్ నగర్, ఆమన్ గల్ లను కలిపి ఒక డిసిపి జోన్ గా ఏర్పాటు చేశారు. ఇందులో షాద్ నగర్ డిసిపి జోన్ హెడ్ క్వార్టర్ కార్యాలయంగా ఉండడం విశేషం. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఫ్యూచర్ సిటీ కోసం కొత్త కమిషనరేట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఇప్పుడు షాద్ నగర్ కు డిసిపి అధికారి కొత్తగా నియామకము జరుగుతుంది. షాద్ నగర్ డిసిపి జోన్ పరిధిలో మొత్తం తొమ్మిది మండలాలు చేరాయి. ఇందులో షాద్ నగర్ ఏసిపి పరిధిలో చౌదరి గూడెం, కొందుర్గు, కొత్తూరు, నందిగామ, షాద్ నగర్ ప్రాంతాలు ఉండగా అమన్ గల్ ఏసిపి పరిధిలో అమన్ గల్, కేశంపేట, మాడుగుల, తలకొండపల్లి మండలాలు ఉన్నాయి. అయితే నియోజకవర్గంలోని కేశంపేట మండలం ఆమన్ గల్ ఏసిపి పరిధికి వెళుతుంది. మిగతా పోలీస్ స్టేషన్లను షాద్ నగర్ ఏసిపి పరిధిలోకి వస్తాయి. ప్రభుత్వం ఈ నూతన నిర్ణయం తీసుకోవడంతో గతంలో నందిగామ, కొత్తూరు మండలాలకు శంషాబాద్ ఏసిపి పరిధి నుండి విముక్తి లభించినట్టు అయింది.

# అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం

**పరిహారం అందించేందుకు చర్యలు**

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**





**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. నితిక పంత్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అట్రాసిటీ కేసులపై అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో అట్రాసిటీపై 32 కేసులు నమోదయాయని, 29 కేసులలో బాధితులకు 20 లక్షల రూపాయల పరిహారం మంజూరు అయిందని, ఈ నగదు బాధితుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి నెల 30వ తేదీన గ్రామాలలో స్థానిక తహసీల్దార్, ఎస్ ఐ., ఇతర అధికారులతో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుల వివక్ష లేకుండా అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసులపై పూర్తి స్థాయి విచారణ జరిపి నేరం చేసిన వారికి శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్ పి వహీదుద్దీన్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి అశోక్, సత్యజిత్ మండల్, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి,అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కేశవరావు, అశోక్, సిడాం అర్జు, గోపాల్, గణేష్, గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

# అవసరానికి మించి యూరియాను వాడొద్దు

**జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం సంయుక్త సంచాలకులు, మహబూబ్ నగర్ జిల్లా నోడల్ అధికారి బాలునాయక్ జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ బుధవారం జడ్చర్ల మండలం బాదేపల్లిలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం 2 ను తనిఖీ చేశారు. ఆగ్రో రైతు సేవ కేంద్రంలో యూరియా కొనుగోలు వివరాలను, యూరియా బుకింగ్ విధానంను రైతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కలిగించారు.





రైతులతో మాట్లాడుతూ యూరియాను వృధా చేయొద్దు అని పంటలకు వేసేటప్పుడు మొక్క దగ్గర యూరియా వేసిన తర్వాత మట్టి కప్పినట్లు అయితే యూరియా ను మొక్క బాగా తీసుకుంటుందని తెలిపారు అలాగే రైతులకు అవసరంకి మించి యూరియా వాడకూడదు, అవసరం మేరకు కొనుగోలు చేయాలని తెలిపారు జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 17610 మంది రైతులు నేటివరకు 52545 యూరియా బ్యాగ్స్ ను ఆన్లైన్ లో బుక్ చేసుకోవడం జరిగిందని వివరించారు అందులో 46193 బ్యాగ్స్ రైతులు కొనుగోలు చేయడం కూడా జరిగింది. ఇంకను 26220 యూరియా బస్తాలు యాప్ లో కొనుగోలు సిద్ధంగా ఉన్నాయి అని తెలియచేశారు

కావున రైతులు యూరియా విషయంలో ఎటువంటి ఆందోళన చెందకుండా యూరియా బుకింగ్ యాప్ ద్వారా కొనుగోలు చేయవలసిందిగా సూచించడం జరిగింది. యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులు తప్పనిసరిగా వారి యొక్క ఆధార్ కార్డు, పాట్టా పాస్ పుస్తకం తీసుకుని వెళ్ళగలరు అని సూచించారు.

## బోగారం గ్రామ అభివృద్ధే లక్ష్యం?

**ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**గ్రామంలో వార్డుల సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన**

**ప్రజల దగ్గరకే పాలన?**

**వార్డులలో సమస్యలు పరిశీలన**

**బోగారం సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్**







**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం బోగారం గ్రామంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ గ్రామంలోని పలు వార్డులలో పర్యటించి స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్రజల నుంచి నేరుగా వినిపించిన అంశాల్లో కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో గ్రామస్తుల్లో సానుకూల స్పందన కనిపించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను వార్డు మెంబర్లు లేదా గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎల్లవేళలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్‌తో పాటు వార్డు మెంబర్లు గోగు ప్రమీల రమేష్, కనుకు మల్లేశం, మేడి ఆంజనేయులు దేవి, నేరటిమానస సురేష్ పాల్గొన్నారు.

## రాబోయే మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ కీలకం

**డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్**





**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** రాబోయే మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ కి ఎంతో కీలకమని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని నారాయణపూర్ లో మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో, అలియాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులతో విడి విడిగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. గల్లీ స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని అన్నారు. పార్టీ కోసం అంకితభావంతో కష్టపడే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కరదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టీఏ మెంబెర్ జైపాల్ రెడ్డి, మూడుచింతలపల్లి మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, గోనె మహేందర్ రెడ్డి, తుంకి రమేష్, దోసకాయల వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అక్షిత
గురువారం | 01 | జనవరి | 2026

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలి ఎస్సై కైకూరి నరేష్

**మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు**

**డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్**

**ఎస్సై కైకూరి నరేష్**





**త్రిపురారం, అక్షిత న్యూస్ :** ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని రాత్రిపూట యువత ఎవరు మద్యం సేవించరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ కైకూరు నరేష్ తెలిపారు తమ పోలీస్ సిబ్బందితో మంగళవారం సాయంత్రం నుండి గురువారం ఉదయం వరకు పోలీస్ గస్తీ నిర్వహిస్తామని గ్రామాలలో యువత స్నేహపూర్వకంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మద్యం సేవించి రోడ్లపై గొడవలు చేయకూడదని ప్రజలకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాలలో యువత నూతన సంవత్సరాలు వేడుకలు జరుపుకోవాలని పేర్కొన్నారు మండలంలోని ప్రతి గ్రామాలలో తమ పోలీస్ సిబ్బంది గస్తీ ఉంటారని యువత ఎవరు పెడదారిన పోకుండా ఉండాలని ఈ సందర్భంగా కైకూరి నరేష్ తెలిపారు ఏదైనా అల్లర్లు జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సాలార్ నగర్‌లో 'భూ ఆధార్' సర్వే

**పైలట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలి**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సాలార్ నగర్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ' భూ ఆధార్' సర్వే పైలట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామంలోని ప్రతి భూ యజమానికి సంబంధించిన భూమి వివరాలను స్పష్టమైన సరిహద్దులతో పాటు ఖచ్చితమైన అక్షాంశాలు, రేఖాంశాలతో గుర్తించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూ సర్వే పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, సర్వే పనులను వేగవంతం చేయాలని, అమలు సమయంలో ఎదురయ్యే సమస్యలు లేదా అభ్యంతరాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఈ. నవీన్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అశోక్, తహసీల్దార్లు, సర్వేయర్లు, తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గజ్జెలి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు..

**సేవా కార్యక్రమాలు**

**50 మందికి పైగా రక్తదానం**

**150 మందికి ఉచిత వైద్య పరీక్షలు..**



**మేడ్చల్, అక్షిత బ్యూరో:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లో సాయి నగర్ బస్ స్టాప్ వద్ద

బీజేపీ నాయకులు గజ్జెల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా సమాజ సేవే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం,రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల కాలనీల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సేవలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ శిబిరంలో సుమారు 50 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగా,150 మందికి పైగా ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు.ముఖ్యంగా మధుమేహం,థైరాయిడ్,గుండె సంబంధిత వైద్య



పరీక్షలు చేయడం ద్వారా ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను ముందుగానే తెలుసుకునే అవకాశం లభించింది. వైద్యులు ప్రజలకు అవసరమైన సూచనలు,జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఇటువంటి శిబిరాలు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.పుట్టినరోజును ఆడంబరాలకు కాకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడమే తన లక్ష్యమని గజ్జెల్లి సంతోష్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉప అధ్యక్షులు కొల్లి మాధవి,మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి,

స్థానిక పార్టీ అధ్యక్షులు ప్రసాద్ రాజు,నరేంద్ర చౌదరి,మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు,బిజెపి నాయకులు కాసాని నర్సిములు,దాసి నాగరాజు సుమన్ రావు,పద్మ ప్రసాద్,డాక్టర్ రాజు,జక్కుల రవి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమ స్పాన్సర్ కాసాని సంతోష్ మాట్లాడుతూ ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని అన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బీజేపీ కార్యకర్తలకు, సహకరించిన సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందానికి,అంజని పుత్ర బ్లడ్ బ్యాంకు అలాగే పాల్గొన్న కాలనీల ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలి

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్...**



**మహాదేవపూర్,అక్షిత ప్రతినిధి:** బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన 'ఆపరేషన్ స్మైల్?12' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఆపరేషన్ స్మైల్ ను పకడ్బందీగా అమలు చేయడానికి జిల్లా పోలీస్ శాఖ, కార్మిక శాఖ, మహిళా?శిశు సంక్షేమ శాఖ, చైల్డ్‌లైన్, విద్యాశాఖ, జిల్లా బాలల సంక్షేమ కమిటీ సిడబ్ల్యుసి అధికారుల సమన్వయంతో ప్రత్యేకంగా రెండు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

ఈ తనిఖీల్లో హోటళ్లు, ధాబాలు, దుకాణాలు, గ్యారేజీలు, పరిశ్రమలు, ఇటుక బట్టీలు, రోడ్డు పక్కన పనిచేస్తున్న ప్రాంతాలు, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాలు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల్లో గుర్తించిన బాలలను వెంటనే మహిళా?శిశు సంక్షేమ శాఖ అధికారులకు, చైల్డ్‌లైన్ సిబ్బందికి అప్పగించి, సిడబ్ల్యుసి ద్వారా పునరావాసం, విద్య మరియు వివిధ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

అదేవిధంగా, బాలల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టకుండా విద్యపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.బాలల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించాలని, ఎక్కడైనా బాలలు పనిలో ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు100 లేదా చైల్డ్‌లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్ :** భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు ఆత్మకూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత తహసిల్దార్ తో మాట్లాడుతూ సంబందించి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయుట వేగవంతం చేయాలనీ,భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి సమస్య పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు,భూభారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి6 చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు.అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చూడాలన్నారు.భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు,



ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు,దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయాలన్నారు.రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్షిప్ గురించి విద్యార్థులను ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరగకుండా జీపీఓ లను పంపించి విద్యార్థిని విద్యార్థులు ఏ స్కూల్లో చదువుతున్నారో అక్కడే పని అయిపోయేలా చూడాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య,గిర్దవర్ మల్లికార్జున్ రావు,వెంకటేశ్వర్లు, జిపిఓ,శ్రీనివాస్ చారి, రాజయ్య,సత్యనారాయణ, నర్సింహా,వీరాస్వామి, దాసరి వీరయ్య,కంప్యూటర్ ఆపరేటర్ రమేష్,రవి కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టుల హక్కులను ప్రభుత్వం కాలరాయద్దు....

**మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి....**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులను కాలరాయద్దని మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అభిప్రాయ పడ్డారు.సమాజ సేవకులుగా పేరొందిన జర్నలిస్టులు అటు ప్రభుత్వాలకు,ఇటు ప్రజలకు వారధిగా పనిచేసే గొప్ప వ్యక్తులని అన్నారు.అటువంటి జర్నలిస్టులను వర్గాలుగా చీల్చి అవమానించ వద్దని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు నూతనంగా జారీ చేయనున్న అక్రిడేషన్ కార్డుల ప్రక్రియ కోసం జారీ చేసిన జీవో నెం.252 ను సవరించేందుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే (హెచ్?143) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి,జీవో 252 లోని నిబంధనలను సవరించి న్యాయం చేయాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఇంతకాలం ఏకతాటిపై ఉన్న జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్టులు,డెస్క్ జర్నలిస్టులు అనే రెండు వర్గాలుగా చేసి తారతమ్యాలు చూపడం సరికాదన్నారు. గతనీలో 239 జీవో ప్రకారం 23 వేల అక్రెడిటేషన్ కార్డులు రాగా, ప్రస్తుతం ప్రభుత్వం నూతననీగా తీసుకొచ్చిన 252 జీవో ప్రకారంతో పోలిస్తే సుమారు 13 వేల అక్రెడిటేషన్ కార్డులు జర్నలిస్టులు కోల్పోతున్నారని, ఇప్పుడు వారంతా ఎటు పోవాలని ప్రశ్నించారు.ప్రస్తుత జీవోను ప్రభుత్వం పునరాలోచించి తక్షణమే సవరణ చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల అసెంబ్లీ జర్నలిస్టుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘ జిల్లా అధ్యక్షులు వజ్జ వీరయ్య యాదవ్,బొజ్జ ఎడ్వర్డ్,చల్లా చంద్రశేఖర్, ఊటుకూరి రవీందర్, పెద్దింటి శ్యాం సుందర్ రెడ్డి, గుణగంటి సురేష్, అమరగాని నాగేందర్ వల్లాస్ ప్రవీణ్, యాకయ్య బచ్చు పురుషోత్తం, రామచారి, సతీష్, పిన్నెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ కస్టోడియల్ మృతికి కారకులైన వారిని విధులు నుండి తొలగించాలి: రామ్ సైదులు



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి...** కర్ల రాజేష్ మృతి కి కారకులైన అధికారులను విధుల నుండి తొలగించాలని తెలంగాణ మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు ప్రభుత్వంని డిమాండ్ చేసారు బుధవారం మండల కేంద్రం లో ఏం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు కొత్త పల్లి రవి ఆధ్వర్యంలో కర్ల రాజేష్ మృతి కి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇప్పటికే 1635 లాకప్ డెత్ లు జరిగాయని, ఇలాంటివి అన్ని కూడా కుల అహంకారంతోనే జరుగుతున్నాయని, అదే క్రమంలో కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ కస్టడీ మృతికి కారకులైన చిలుకూరు మండల ఎస్సై సురేష్ రెడ్డిని, కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగం, కారకులైన పోలీస్ సిబ్బందిని అందరినీ కూడా తక్షణమే విధుల నుంచి బహిష్కరించాలని, వారిపై మర్డర్ కేసు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, కర్ల రాజేశ్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకోవాలని , లేని పక్షంలో ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని, ఇలాంటి చట్ట వ్యతిరేకమైన లాక్ అప్డెత్లు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వాలు గట్టి చట్టాలు తీసుకురావాలని, కారకులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. జనవరి 10న చలో కోదాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా కులాలకు మతాలకు అతీతంగా పాల్గొని కోరడం జరిగింది. ఇట్టి రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా యమ్ ఎస్ పి ఉపాధ్యక్షులు యాదవెల్లి చంద్రయ్య మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు దూరే వినోద్, గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, అబ్బిరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు రేపురు సాయికిరణ్, మండల ప్రచార కార్యదర్శి ఆలంపల్లి శేఖర్, నకిరేకంటి రమేష్ రామ్ మధు పిట్ట నర్సయ్య నంది పాటి నరహరి రవి, లారీ అసోసియేషన్ అధ్యక్షులు పెండ వినోద్, మచ్చ వేణు, సందాల సైదులు, రేపూరి రాము, రేపూరి నగేష్, మొదలైన వారు పాల్గొన్నారు.

## 100 శాతం ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్**

**మున్సిపల్ లో ఆకస్మిక మీటింగ్ ఏర్పాటు చేసిన సిద్దిపేట కలెక్టర్**




**గజ్వేల్, అక్షిత ప్రతినిధి:** గజ్వేల్ మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో మున్సిపాలిటీ సంబంధించిన ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 100 శాతం ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని బిఎల్ఓలను ఆదేశించారు. ఆయా వార్డుల వారిగా బిల్ కలెక్టర్ లు, సూపర్ వైజర్ లు, బిఎల్ఓ లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు వేగవంతం చేయాలని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రెండు ప్రాంతాల్లో ఓటు ఉన్న వారిపైన దృష్టి సారించి ఒక్క ప్రాంతంలోనే ఓటు హక్కు కల్పించేలా వెరిఫై చెయ్యాలని ఆదేశించారు. ప్రతి రోజు చేసిన మ్యాపింగ్ వివరాలు కంప్యూటర్ లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బాలకిషన్ ను ఆదేశించారు.

## మంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐ డి ఓ సి) లో బుధవారం హన్మకొండ, వరంగల్, భూపాలపల్లి మూడు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించనున్న సమీక్ష సమావేశం నకు హాజరైన రాష్ట్ర ఎస్సీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పూల మొక్క అందజేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద.

## స్వగ్రామంలో ఘనంగా డైరి చైర్మన్ జన్మదిన వేడుకలు



చిట్యాల, అక్షిత న్యూస్: ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ సాగర్ల భాను శ్రీ భిక్షం , ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఓఖుఆ పోలగోని స్వామి,సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్దన్, వార్డు సభ్యులు గంగాపురపి రాము, మేడబోయిన స్వాతి శ్రీను, మర్రి పూలమ్మ శంకర్ ,జనపాల శ్రీను, ఎలిమినేటి హరీ ప్రసాద్, మందుగుల పార్వతమ్మ, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, రూపని యాదయ్య, గుత్తా రవీందర్ రెడ్డి, అనంతుల శంకర్, మర్రి రమేష్, జనపాల గణేష్ ,రూపని చంద్రయ్య, మర్రి యాదయ్య, మందుగుల కుమార్ మర్రి సత్తయ్య,బోయ లక్ష్మయ్య, మేడి రమేష్,కోరబోయిన విజయ్, పోలగోని శ్రీశైలం, మర్రి మహేష్, వసుకుల శంకర్,రూపని రవి, దుబ్బ యాదయ్య,జనపాల జానయ్య,కోరబోయిన లక్ష్మయ్య,బెలిజ మల్లేష్,బెలిజ పరమేష్, సుంకరి అశోక్, కోనేటి ఎల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల నివేదన

**అధికారులను కలిసిన ప్రధాన కార్యదర్శి శ్రీలత**



కొడిమ్యాల, అక్షిత న్యూస్ : మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పూట్కూరి శ్రీలత బుధవారం వివిధ శాఖల మండల అధికారులను వారి వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె చెప్యాల గ్రామంలోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, హెల్త్ సెంటర్ పనుల ప్రారంభం, చెప్యాల ఎక్స్ రోడ్ వద్ద తాగునీటి సమస్య, వీధి దీపాలు, రోడ్ల మరమ్మత్తుల గూర్చి సంబంధిత అధికారులకు విన్నవించి సమస్యల పరిష్కారానికి తమ సహకారం అందించాలని కోరారు. వీరితో పాటు చెప్యాల గ్రామ మాజీ సర్పంచ్ పూట్కూరి రాజశేఖర్ రెడ్డి, ఆర్ టి ఐ జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్, కార్తీక్ రెడ్డి, కల్పన తదితరులు ఉన్నారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు

**ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు తావివ్వొద్దు**

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**



వనపర్తి, అక్షిత ప్రతినిధి : జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన శిక్ష తప్పదని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ హెచ్చరించారు. బుధవారం అదనపు కలెక్టర్ జిల్లాలోని శ్రీరంగాపూర్, పేపనగండ్ల మండలాల్లోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరియు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేపనగండ్ల మండలం గోపాల్ దిన్నె ధాన్యం కొనుగోలు కేంద్రంలో (పిపిసి) అక్రమాలు జరుగుతున్నాయన్న వార్తలపై అదనపు కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయిన వ్యక్తి పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. ఈ విషయంలో సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి, కేసు నమోదు చేసి విచారణ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు నష్టం కలిగిస్తూ అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారిని జైలుకు పంపిస్తాం అని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని తేమ శాతం పరీక్షించిన వెంటనే తూకం వేయాలని సూచించారు. తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు సకాలంలో జమ అయ్యేలా ఇన్చార్జిలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శ్రీరంగాపూర్ మండలం కంబాలాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్లును సందర్శించి మిల్లులోని సౌకర్యాలను, ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించి, మిల్లు యజమానులకు సీఎంఆర్, ధాన్యం దించుకోవడంపై తగిన సూచనలు చేశారు.జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్, రెవెన్యూ సిబ్బంది మరియు సెంటర్ ఇన్చార్జిలు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి

**కర్ల రాజేష్ మృతి వివరణపై సూర్యాపేట కలెక్టర్‌ని కలిసిన మంద కృష్ణ మాదిగ...**



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి : దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి ముమ్మాటికి లాకప్ డెత్ అని,అతని మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, అందుకు బాధ్యుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే విధులు నుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. రాజేష్ మృతిపై వివరణ ఇచ్చేందుకు బుధవారం అతని తల్లి కర్ల లలితమ్మతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో ఆయన రాజేష్ మృతి సంబంధిత విషయాలను వెల్లడించారు.అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని,అందుకోసం నిపుణులైన ఫోరెన్సిక్ డాక్టర్ల బృందం చేత రాజేష్ మృత దేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించాలని కలెక్టర్ ని కోరినట్లు చెప్పారు.ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు.రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే విధుల నుండి తొలగించి,అరెస్టు చేసి ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఆయనతో పాటు ఈ ఘటనలో భాగస్వాములైన పోలీసులందరిని తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు,ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు, చింత వినయ్,ఎర్ర వీరస్వామి, బొజ్జ సైదులు,బోడ సునీల్, కనుకుంట్ల వెంకన్న,కొండపల్లి ఆంజనేయులు,వల్లపట్ల కృష్ణ, దున్న శ్యామ్,డప్పు మల్లయ్య, ములకలపల్లి మల్లేష్,మేడి కృష్ణ,చింత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభవాని బిల్డింగ్ తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా వల్లాల రవి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శ్రీ భవాని తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూనియన్ వర్కర్లకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు వల్లాల రవి మాట్లాడుతూ వర్కర్స్ అందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందజేస్తానని ప్రతి ఒక్కరూ సభ్యతము వెల్ఫేర్ బోర్డు కార్డులు తీసుకొని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు పొందాలని కోరారు. అదేవిధంగా నూతన సంవత్సరం వేడుకలు వాళ్ల కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని రాత్రి వేళన తాగి డ్రైవింగ్ చేయ వద్దన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వల్లాల రవి, ఉపాధ్యక్షుడు నారోజు సత్యనారాయణచారి, కోశాధికారిగా కుంచం మైసయ్య, కంచి కేశవులు, జూకంటి సత్యం, కోడిరెక్కమల్లయ్య, బల్లెం అయోధ్య, జూకంటి సీతయ్య, రెడ్డి చర్ల సాయివరప్రసాద్, తాళ్లపల్లి నరసింహా, వాస హరి వసీం,మహేందర్ రెడ్డి, పగిళ్ల వెంకన్న, వెంకటేశ్వర్లు, పాల్వాయి యాదగిరి రెడ్డి, వేముల సుధాకర్, గుంజ లక్ష్మయ్య, కుంచం ఎల్లయ్య పాల్గొన్నారు.